క్లుప్తంగా

జనరిక్ మందులతో ఆరోగ్యం



జనరిక్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రవిరాజశేఖర్

గూడూరురూరల్: ప్రభుత్వం జనరిక్ మందులను మార్కెట్లోకి అతి తక్కువ ధరకు తీసుకొచ్చి అందిస్తోందని, వీటివల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్‌లు ఉండవని డివిజనల్ కో–ఆపరేటివ్ అధికారి రవిరాజశేఖర్ తెలిపారు. పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయానికి వెళ్లే మార్గంలోని 24 సొసైటీ భవనంలో బుధవారం ప్రధాన మంత్రి జన ఔషధి కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతుల సౌలభ్యం కోసం ఔషధి కేంద్రం ఏర్పాటుకు సొసైటీ చైర్మన్ అట్ల శ్రీనివాసులరెడ్డి, సీఈఓ నారాయణ కృషిచేశారని అన్నారు. ఎంపీపీ బూదూరు గురవయ్య, సొసైటీ అధ్యక్షుడు అట్ల శ్రీనివాసులరెడ్డి, డైరెక్టర్లు క్రిష్ణయ్య, రవిరాజు, మాజీ డైరెక్టర్లు క్రిష్ణారెడ్డి, జనార్ధనరెడ్డి, బాబురెడ్డి, సీఈఓలు రామానాయుడు, నారాయణ సర్పంచ్‌లు వసంత్‌రెడ్డి, పెంచలయ్య, చంద్రమోహన్, రమేష్, రమణారెడ్డి పాల్గొన్నారు.

బీసీలకు చేయూతే లక్ష్యం



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కోటేశ్వరరావు

కోట: బీసీలకు చేయూత అందించడమే లక్ష్యమని బీసీ కులాల ఐక్యత సంస్థ అధ్యక్షుడు మర్లపల్లి గోపి అన్నారు. బుధవారం కోట రవినగర్‌లో బీసీ కులాల ఐక్యత కార్యాలయాన్ని ప్రారంభించారు. దివ్యాంగుడైన ఉప్పల కోటేశ్వరరావు చేతులమీదుగా కార్యాలయం ప్రారంభించారు. అతనికి ట్రైసైకిల్ సాయం అందించడంతోపాటు మరో ఐదుగురు బీసీలకు ఆర్థికసాయం అందజేశారు. రవికుమార్, నారాయణ, సుబ్రమణ్యం, ఇస్మాయిల్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన



ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న వెంకటయ్య

రాపూరు: సార్వత్రిక ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగంపై రాపూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం మాస్టర్ ట్రైనర్ వెంకటయ్య బీఎల్ఓలు, వీఆర్వోలకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. తహసీల్దార్ వెంకటయ్య మాట్లాడుతూ ప్రతి ఓటరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా బీఎల్ఓలు ఓటరుకు అవగాహన కల్పించాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్లు సురేఖ, సునీల్, ఎంఈఓ శ్రీనివాసులు, ఏఈలువాసు, ఆంజనే యు లు, సర్దార్, వెంకటరాజేష్, జయకుమార్, హౌసింగ్ ఏఈ రామకృష్ణ, బీఎల్వోలు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి



పరీక్ష సామగ్రి అందజేస్తున్న ఎస్‌ఐ

కోట: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఎస్‌ఐ నాగబాబు విద్యార్థులకు సూచించారు. కోట జెడ్పీ బాలికల హైస్కూల్ పదవ తరగతి విద్యార్థులకు బుధవారం అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో మీజూరు చంద్రప్రకాష్, హెచ్ఎం భాస్కర్ పాల్గొన్నారు.

ప్రశాంతతకు సహకరించాలి



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఎస్‌ఐ

దక్కిలి (బాలాయపల్లి): గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొనేలా ప్రజలు, ప్రజాప్రతినిధులు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని బాలాయపల్లి ఎస్‌ఐ మహబూబ్ సుభాని తెలిపారు. పాకపూడి, జయంపు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను బుధవారం ఆయన సందర్శించారు. అనంతరం జయంపు హైస్కూల్ పదవ తరగతి పరీక్షలు నిర్వహించే గదులను కూడా పరిశీలించారు.

అవగాహన కల్పించాలి

నాయుడుపేటటౌన్: బాల్యవివాహాలు జరగకుండా తల్లిదండ్రులకు అంగన్‌వాడీ కార్యాకర్తలు అవగాహన కల్పించాలని నాయుడుపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ కె.ఉమామహేశ్వరి సూచించారు. మహిళా దినోత్సవం పురస్కరించుకుని బుధవారం పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయం వద్ద ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సూపర్‌వైజర్లు షేక్ ఆషా బేగం, ఆర్.సుగుణమ్మ, కె.మణెమ్మ, సాయిలక్ష్మి పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో సంపూర్ణ ఆరోగ్యం

పెళ్లకూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్యసురక్షతో ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఎంపీడీఓ అన్నపూర్ణారావు అన్నారు. బుధవారం కలవకూరు గ్రామ సచివాలయ ప్రాంగణంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి పలువురు వైద్యపరీక్షలు చేయించుకుని చికిత్స పొందారు. ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందించి జగనన్న సురక్షతో సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ముందుగా వైద్యులు, వైద్య సిబ్బందిచే ఇంటింటికీ వెళ్లి వ్యక్తిగత వివరాలను నమోదు చేసి వలంటీర్లు, ప్రజాప్రతినిధుల సహకారంతో హెల్త్‌క్యాంపుపై అవగాహన కల్పించారు. తర్వాత మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సర్పంచ్ పుల్లమ్మ, డాక్టర్ టీకే ఉమ, కార్యదర్శి మధుమోహన్ పాల్గొన్నారు.

చిల్లకూరులో..

చిల్లకూరు: మండలంలోని తిక్కవరం సచివాలయంలో బుధవారం చింతవరం ఆస్పత్రి వైద్యబృందం ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తిరుపతి నుంచి వచ్చిన ప్రత్యేక వైద్యులు రోగులకు వైద్యపరీక్షలు చేశారు. సర్పంచ్ ఓడూరు సతీష్‌రెడ్డి, గూడూరు ఏఎంసీ చైర్‌పర్సన్ ఓడూరు యమునమ్మ, చింతవరం వైద్యులు, పంచాయతీ కార్యదర్శి రమణయ్య పాల్గొన్నారు.

రాపూరులో..

రాపూరు: మండలంలోని పంగిలి గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. శిబిరంలో 410 మంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారని వైద్యురాలు సుదర్శనమ్మ తెలిపారు. సర్పంచ్ లక్ష్మీదేవమ్మ, వైద్యులు నర్మద, నాజ్మ, గురవయ్య పాల్గొన్నారు.



పంగిలిలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఓజిలిలో..

ఓజిలి: మాచవరం సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఎంపీడీఓ శ్రీనివాసులు మాట్లాడుతూ వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రోగులకు జగనన్న వైద్య కిట్లు, మందులను పంపిణీ చేశారు. సర్పంచ్ పిండుకూరు మౌనిక, వైద్యాధికారి రమేష్, సిబ్బంది రవి, పంచాయతీ కార్యదర్శి పెద్దమస్తానయ్య, వైఎస్సార్‌సీపీ నేత మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

వెంకటగిరిలో ..

వెంకటగిరిరూరల్: సిద్ధవరం గ్రామంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు ఉచితంగా వైద్యపరీక్షలు



కలవకూరులో ఆరోగ్య సురక్ష

నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అనంతరం జగనన్న సురక్ష కార్డులను పంపిణీ చేశారు. సీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ లక్ష్మి, వైద్యులు వసుంధర, జనత, సర్పంచ్ రమణమ్మ, వైఎస్సార్‌సీపీ నేతలు సిద్ధవరం కుమార్ పాల్గొన్నారు.



సిద్ధవరంలో సురక్ష కార్డులను పంపిణీ చేస్తున్న వైద్యులు



జగనన్న ఆరోగ్య సురక్షలో నేతలు, అధికారులు



ఓజిలిలో వైద్యపరీక్షలు

మాట తప్పని నేత జగన్



సిద్ధం కిట్లను నేతలకు అందజేస్తున్న మేరిగ మురళీధర్

●ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్

కోట: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి మాట తప్పని నేతగా నిలిచారని ఎమ్మెల్సీ, గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త మేరిగ మురళీధర్ అన్నారు. బుధవారం కోటలో మేరిగ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డికి మరోసారి అవకాశం ఇచ్చి గెలిపించుకుంటే మరింత సంక్షేమ పాలన అందిస్తారన్నారు. ఈనెల 10న మేదరమెట్లలో జరగనున్న సిద్ధం సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దీనికి సంబంధించిన కిట్లను కోటలో నాయకులకు అందజేశారు. సిద్ధం సభలకు వస్తున్న జనాదరణ చూసి ప్రతిపక్ష నాయకులకు కంటిమీద కునుకులేకుండా పోతోందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ సంపత్‌కుమార్‌రెడ్డి, విజయకుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు మొబీన్, శివకుమార్ పాల్గొన్నారు.

పరామర్శ

వాకాడు: గొల్లపాళెం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత పాపారెడ్డి మనోజ్‌కుమార్‌రెడ్డి తండ్రి పాపారెడ్డి సుబ్రమణ్యంరెడ్డి మృతిచెందడంతో బుధవారం ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ గ్రామానికి వెళ్లి పరామర్శించారు. మురళీధర్ సుబ్రమణ్యంరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో నటుడు చిన్నా ఉన్నారు.

అన్ని రంగాల్లో చైతన్యవంతం కావాలి



ఐక్యతను చాటుతున్న నేదురుమల్లి రాజ్యలక్ష్మి, మహిళా నేతలు

–మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి.

వెంకటగిరిరూరల్: నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో చైతన్యవంతం కావాలని మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. పట్టణంలోని నాగేశ్వరి ఫంక్షన్‌హాల్‌లో మహిళా పవర్ అధ్యక్షురాలు ధనియాల రాధ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. నేదురుమల్లి రాజ్యలక్ష్మి పాల్గొని జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు కాస్త ఆర్థికంగా స్థిరపడుతున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో 100శాతం పురుషులతో సమానంగా పయనించే రోజు వస్తుందని జోస్యం చెప్పారు. రానున్న ఎన్నికల్లో అందరూ సమష్టిగా పనిచేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. అనంతరం మహిళలకు శాలువ, పుష్పాలతో ఘనంగా సన్మానించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, జిల్లా గ్రంథాలయసంస్థ చైర్‌పర్సన్ దొంతుశారద, వైఎస్సార్‌సీపీ రాష్ట్రకార్యదర్శి దేవికా చౌదరి, మున్సిపల్ విప్ పూజారి లక్ష్మి, సీడీపీఓ శంషాద్‌బేగం, కౌన్సిలర్లు కందాటి కల్యాణి, వహిద హెచ్ఎంలు లక్ష్మి, తులసిజ్యోతి పాల్గొన్నారు.

మంచి మనసుతో మద్దతివ్వండి



దక్కిలి: వెంగమనాయుడపల్లి గ్రామస్తులతో నేదురుమల్లి రాజ్యలక్ష్మి

దక్కిలి: ప్రజలందరూ మంచి మనసుతో వైఎస్సార్‌సీపీకి మద్దతు పలకాలని మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి కోరారు. శ్రీపురం, వెంగమనాయుడుపల్లిలో బుధవారం పలువురిని ఆమె పరామర్శించారు. ఆమె మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవాలన్నారు. అదేవిధంగా వెంకటగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ముందుగా ఆమె శ్రీపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత ఎం.గోపాల్‌రెడ్డి కుమారుడు వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరయ్యారు. వెంగమనాయుడుపల్లిలో మాజీ సర్పంచ్ ఎస్ రమణయ్య కుటుంబసభ్యులను పరామర్శించారు. జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, ఎంపీపీ తంబిరెడ్డి తనూజారెడ్డి, నేతలు శివారెడ్డి సన్నిబోయిన ఈశ్వరయ్య, చంద్రారెడ్డి, గోపాల్‌రెడ్డి., రమేష్, పిల్లి రామసుబ్బారెడ్డి, బండి రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు గడప గడపకు ..

రాపూరు: రాపూరులో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ పాపకన్ను దయాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దందోలు నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పాల్గొంటారని, అధికారులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని వారు కోరారు

సర్వసభ్య సమావేశం నేడు

ఓజిలి: ఓజిలి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సర్వసభ్య సమావేశం జరుగుతుందని స్థానిక ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పక హాజరుకావాలని ఆయన కోరారు.

శంకుస్థాపన

దొరవారిసత్రం: వెదురుపట్టు ఎస్టీ కాలనీల నుంచి దుప్పలవారికండ్రిగ గ్రామాల మధ్య ఉన్న కాళంగి నదిపై రూ.12.30 కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి గురువారం స్థానిక ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య శంకుస్థాపన చేయనున్నారు.

నృసింహుని సేవలో ఆర్లగడ్డ ఎమ్మెల్యే

రాపూరు: పెంచలకోన పెనుశిల లక్ష్మీనరసింహ స్వామిని బుధవారం రాత్రి ఆర్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రరెడ్డి కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆయనకు దేవస్థాన అధికారులు స్వాగతం పలికి మూడు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆర్టీసీ ప్రయాణం సురక్షితం

రాపూరు: ఆర్టీసీ ప్రయాణం సురక్షితమని రాపూరు ఆర్టీసీ డిపో మేనేజర్ అనిల్‌కుమార్ కోరారు. స్థానిక ఆర్టీసీ బస్టాండులో బుధవారం బస్సుల్లో ఏర్పాటు చేసిన బాక్సులో ఉన్న టికెట్‌లను లక్కీడిప్ ద్వారా తీసి విజేతలకు బహుమతులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాపూరు–గూడూరు, రాపూరు–వెంకటగిరి మార్గమధ్యలో ప్రయాణించే ప్రయాణికులు బస్సు దిగే సమయంలో తమ టికెట్‌పై ఫోన్ నంబర్, ఊరు, అడ్రస్ రాసి బస్సులో ఏర్పాటుచేసిన బాక్స్‌లో వేస్తే 15 రోజులకు ఒక లక్కీడిప్ ద్వారా ఆరుగురిని ఎంపిక చేసి బహుమతులు అందిస్తున్నట్లు వివరించారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎస్టీఐ బషీర్‌అహ్మద్, డీసీ రహమాన్, విజేతలు ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు ఉన్నారు.



విజేతలకు బహుమతులను అందిస్తున్న డీఎం

ఘనంగా సరస్వతి పూజ



బహుమతులు అందజేస్తున్న ఎంఈఓలు

వెంకటగిరిరూరల్: పట్టణంలోని బంగారుపేట బీసీ కాలనీ ఎంపీయూపీ పాఠశాలలో సరస్వతి పూజను బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణలో ఉన్న సరస్వతి దేవి విగ్రహానికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ఎంఈఓ వెంకటేశ్వర్లు, బాబయ్య పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అనంతరం ఉపాధ్యాయులు ఎంఈఓలు, యూటీఎఫ్ నేతలు కుమార్‌స్వామి, ఉదయ్‌కుమార్, శ్రీనివాసన్ సేవా సమితి ప్రతినిధులకు శాలువ, పుష్పగుచ్చాలతో అభినందించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో హెచ్ఎం నరేష్ పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌కు చేరిన పది ప్రశ్నపత్రాలు



ప్రశ్నపత్రాలను భద్రపరుస్తున్న అధికారులు



గూడూరు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద..

నాయుడుపేటటౌన్: పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి సెట్–1 ప్రశ్నపత్రాలు బుధవారం నాయుడుపేట పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నాయి. వీటిని స్థానిక కస్టోడియన్ అధికారులు పి.రవి, ఏ.రవి సారథ్యంలో పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్‌లు పోలీస్‌స్టేషన్‌లో భద్రపరిచారు.

గూడూరులో...

గూడూరురూరల్: గూడూరు ఒకటవ, రెండవ పట్టణ పోలీసస్టేషన్‌లలో బుధవారం పదవ తరగతి పబ్లిక్ పరీక్షల సెట్–1 ప్రశ్నపత్రాలను జిల్లా కేంద్రం నుంచి తీసుకుని వచ్చి భద్రపరిచారు. ఎంఈఓలు కాంచన, రవూఫ్‌ల పర్యవేక్షణలో పది ప్రశ్నపత్రాలను రెండు పోలీస్‌స్టేషన్‌లలో భద్రపరిచారు. అదేవిధంగా చిల్లకూరు పోలీసస్టేషన్లో ప్రశ్నపత్రాలు భద్రపరిచారు.

వెంకటగిరిలో..

వెంకటగిరిరూరల్: స్థానిక సీఐ సంగమేశ్వరరావు, ఎస్‌ఐ సుధాకర్‌రెడ్డి, ఎంఈఓ వెంకటేశ్వర్లు, బాబయ్యల ఆధ్వర్యంలో పశ్నపత్రాలను స్ట్రాంగ్‌రూంలో భద్రపరిచారు.

సదస్సును జయప్రదం చేయండి

చిల్లకూరు: సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేయనున్న రాష్ట్ర సదస్సును విజయంవంతం చేయాలని కుల నిర్మూలనా పోరాట సమితి నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏరూరు గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర సదస్సు కరపత్రాలను బుధవారం విడుదల చేశారు. కార్యక్రమంలో కుల నిర్మూలనా పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బాలయ్య పెద్ద సంఖ్యలో సమితి సభ్యులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఒడిశా కార్మికుడి మృతి

నాయుడుపేటటౌన్: మేనకూరు గ్రామంలో ఎన్టీఆర్ కాలనీ సమీపంలో నివాసం ఉంటున్న ఒడిశాకు చెందిన కార్మికుడు సమీర్ సాంత్రా(44) అస్వస్థతకు గురై మృతిచెందినట్లు పోలీసులు బుధవారం తెలిపారు. ఒడిశా ప్రాంతానికి చెందిన సమీర్ రెండు నెలల నుంచి మేనకూరు సెజ్ పరిధిలోని ఓ పరిశ్రమలో కార్మికుడుగా పనిచేస్తున్నాడు. మేనకూరు గ్రామంలోని ఎన్టీఆర్ కాలనీలో ఓ ఇంట్లో మరో ఇద్దరు కార్మికులతో కలిసి నివాసం ఉంటున్నాడు. మంగళవారం తీవ్ర అస్వస్థతకు గురికావడంతో అతన్ని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించేటప్పటికే మృతిచెందినట్లుగా ప్రభుత్వ వైద్యులు గుర్తించారు. మృతుడి కుమారుడు సురేంద్ర సాంత్రా బుధవారం నాయుడుపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మస్తానమ్మకు నివాళి



కిలివేటి సమక్షంలో సత్యనారాయణరెడ్డి చేతుల మీదుగా పార్టీ కండువా కప్పుకుంటున్న విజయ్‌కుమార్



మస్తానమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్

తడ: సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తల్లి, కాదలూరు పంచాయతీ సర్పంచ్ కిలివేటి మస్తానమ్మ ఉత్తరక్రియలు ఆమె స్వగ్రామం కాదలూరులో బుధవారం నిర్వహించారు. పలువురు ప్రముఖులు, పార్టీశ్రేణులు, అధికారులు మస్తానమ్మ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి సంజీవయ్యతోపాటు కుటుంబసభ్యులను పరామర్శించారు. సాయంత్రం మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ కాదలూరు వెళ్లి మస్తానమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు.

అన్నకు అండగా ఉంటా..

ఎమ్మెల్యే సంజీవయ్య రెండు సార్లు శాసన సభకు ఎంపికయ్యే క్రమంలో ఆయన తల్లితోపాటు అన్నదమ్ములు, భార్య, ఇద్దరు కుమార్తెలు ఎంతో శ్రమించారు. తమ్ముడు కిలివేటి విజయ్‌కుమార్ ఇటీవల కొన్ని పరిణామాల నేపథ్యంలో తమిళనాడుకు చెందిన ఓ పార్టీలో చేరారు. పార్టీ మారినా అన్న కిలివేటిపై ప్రేమతో విజయ్‌కుమార్ ఎస్‌డీసీసీ బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి చేతులమీదుగా బుధవారం తల్లి ఉత్తరక్రియల సందర్భంగా ఆమె చిత్రపటం వద్దే విజయ్‌కి పార్టీ కండువా కప్పి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ సూళ్లూరుపేటను జగనన్న తరువాత అత్యధిక మెజారిటీలో రెండో స్థానాన్ని సాధించేందుకు అందరం కలిసికట్టుగా కృషిచేస్తామని అన్నారు.

నేటి నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

సూళ్లూరుపేట: పట్టణంలోని గంగా పార్వతి త్రినేత్ర సంభూతుడైన నాగేశ్వరస్వామి ఆలయంలో బుధవారం నుంచి 11వ తేదీ వరకు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పాంచాహ్నిక బ్రహ్మోత్సవాలను నిర్వహించేందుకు ఆలయ చైర్మన్ చెన్నారెడ్డి సుబ్రమణ్యంరెడ్డి, ఈఓ మమత ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు చేశారు. బుధవారం సాయంత్రం 4 గంటలకు గ్రామశక్తి చెంగాళమ్మ పరమేశ్వరీ అమ్మవారి ఆలయం ఆవరణలో పుట్టమట్టి స్వీకరణ, అమ్మవారి ఆజ్ఞ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చెంగాళమ్మ ఆలయంలో స్వీకరించిన పుట్టమట్టిని నాగేశ్వరాలయం దాకా మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఆ తరువాత సాయంత్రం 6.30 నుంచి 10.30 దాకా విఘ్నేశ్వర పూజతో ఉత్సవాలను ప్రారంభించనున్నామని స్వామిరెడ్డి తెలిపారు. భక్తులు బ్రహ్మోత్సవాలకు విచ్చేసి శివపార్వతుల కృపాకటాక్షానికి పాత్రులు కావాలని ఆయన కోరారు. పాలకమండలి సభ్యులు కొండూరు వెంకటేశ్వర్లు, గుండాల భువనేశ్వరి, వంకా చంద్రశేఖర్, వేనాటి తిరుపాలమ్మ, ఒంటెల చెంగమ్మ, రుద్రపాటి సూర్యనారాయణ, ఎక్స్ అఫీషియో సభ్యులు పేటేటి సునీల్‌కుమార్‌శర్మ పాల్గొన్నారు.



పుట్టమట్టి ఊరేగింపులో పాలకమండలి చైర్మన్, సభ్యులు

రోడ్డు సమస్యపై గ్రామీణులతో చర్చ

సూళ్లూరుపేట రూరల్: మండలంలోని అటకానితిప్ప నుంచి పేర్నాడు వరకు ఉన్న రోడ్డు సమస్యకు ఉన్నతాధికారులతో చర్చిస్తానని తహసీల్దార్ గోపాలకృష్ణ తెలిపారు కడపత్ర, దామరాయి, కొరిడి పంచాయతీల ప్రజలతో అటవీశాఖ అడ్డంకితో కొన్ని సంవత్సరాలుగా రోడ్డు వసతి లేదు. ఇటీవల రోడ్డు వేస్తేనే ఓటు వేస్తామని ఆ ప్రాంత ప్రజలు బ్యానర్లు కట్టి నినాదాలు చేయడంతో బుధవారం తహసీల్దార్ అక్కడికి వెళ్లి అటవీశాఖ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను పిలిపించి సంప్రదింపులు జరిపారు. రోడ్డు సమస్య ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తహసీల్దార్ పేర్కొన్నారు.



గ్రామస్తులతో చర్చిస్తున్న తహసీల్దార్

రైతుల ఖాతాల్లో ఇన్‌పుట్ సబ్సిడీ

సూళ్లూరుపేట రూరల్: ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ జమకానుందని మండల వ్యవసాయ అధికారి కవిత తెలిపారు. ఇటీవల మిచాంగ్ తుపాన్ కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుంచి సాయం అందుతుందని తెలిపారు. మండల పరిధిలోని 1,346 మంది రైతులు 827.34 హెక్టార్ల పంట నష్టపోయారని, వీరికి రూ.1.40 కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. ఎకరా పంటకు రూ.6,800, ఎకరా ఇసుకమేటలకు 7,200, పంటలో మట్టి కొట్టుకుపోవడం రూ.18,800 వరకు రైతులకు అందుతుందని తెలిపారు.